గర్భిణీలలో రక్తహీనత, పోషకాహార లోపాలు లేకుండా

వైద్య సేవలు అందించండి

- కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా వైద్య అధికారులు , ఎ.ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు సంయుక్తంగా విధులు నిర్వహించి గర్భిణీలలో రక్తహీనత, పోషకాహార లోపాలు లేకుండా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి వైద్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ముఖ్యమంత్రి సలహాదారు సమీర్ శర్మ అమరావతి నుండి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్, జే.సి. డి.కె బాలాజీ , జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు సూచిస్తూ స్పందన వినతులు సకాలంలో పరిష్కరించాలని, వైద్య అధికారులు గర్భిణీ స్త్రీలకు సంబంధించి రక్త హీనత పరీక్షలలో 83 శాతంగా ఉందని, 10-19 కౌమార దశ వయస్సు వారిని కేవలం 54 శాతం పరీక్షలు నిర్వహించారని వంద శాతం పూర్తి చేయాలని, వారికి తగిన పౌష్టికాహార సలహాలు, మందులు అందించాల్సి ఉంటుందని అనీమియా లేని జిల్లా సాధనకు వైద్య బృందం కృషి చేయాలని అందుకు తగ్గ సౌకర్యాలు గ్రామ స్థాయి విలేజ్ క్లినిక్ ల నుండి జిల్లా ప్రధాన ఆసుపత్రుల వరకు, ఫ్యామిలీ డాక్టర్ విధానం అందుబాటులో ఉందని అన్నారు. పాఠశాలల్లో బడి మానేసిన పిల్లలు 8674 మంది ఉంటే ఇంకా 1497 మందిని గుర్తించి బడిలో చేర్పించాల్సి ఉందని అన్నారు. బడులలో మరుగు దొడ్లు కు సంబంధించి 109 వినతులు అందితే 89 వినతులు పరిష్కరించామని మిగిలినవి కూడా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సమీక్షలో డి.ఎం.అండ్ హెచ్ ఓ శ్రీహరి, డి.ఈ.ఓ. శేఖర్, డి.పి.ఓ. రాజ శేఖర రెడ్డి, సి.పి.ఓ. అశోక్ కుమార్, పి.డి. ఐ.సి.డి.ఎస్. జయలక్ష్మీ, డి.ఎల్.డి.ఓ. సుశీలా దేవి, ఎస్.సి.సంక్షేమం చెన్నయ్య పాల్గొన్నారు.

ఈ నెల 9 నుండి 14 వరకు ఏ.పి.పి.ఎస్.సి డిపార్ట్మెంట్ పరీక్షలు: డి.ఆర్.ఓ

విశాలాంధ్ర - తిరుపతి : ఈ నెల 9 నుండి 14 వరకు ఏ.పి.పి.ఎస్.సి డిపార్ట్మెంట్ పరీక్షలు జరగనున్నాయని ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస రావు ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో డి.ఆర్.ఓ చాంబర్ నందు .పి.పి.ఎస్.సి డిపార్ట్మెంట్ పరీక్షల నిర్వహణ పై లైజన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. డి.ఆర్.ఓ మాట్లాడుతూ ఇయాన్ డిజిటల్ జూ పార్క్, శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పుత్తూరు, కె.ఎం.ఎం ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ రామిరెడ్డిపల్లి, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ తిరుపతి, నాలుగు కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9గం నుండి 11 గం వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 గం నుండి 4 గం ల వరకు రెండవ సెషన్ జరగనున్నదని పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ఆర్.టి.సి పరీక్షా కేంద్రాలకు బస్సుల ఏర్పాటు, పోలిస్ బందోబస్తు పగడ్బందీగా నిర్వహించి చిన్న పాటి పొరపాటు కూడా లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో లైజన్ అధికారులు డి.టి లు గంగయ్య, భార్గవి, వెంకటేషన్ యుగంధర్ బాబు , స్పెషల్ బ్రాంచ్ చంద్రశేఖర్, ఆర్.టి.సి డి.ఆర్ నాయుడు ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ గణపతి పాల్గొన్నారు.

రాష్ట్ర పట్టణ ప్రణాళిక విభాగంలో ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ఆవశ్యకం

- వార్డు ప్లాన్ సెక్రటరీలకు బిల్డింగ్ ఇన్ స్పెక్టర్ లుగా పదోన్నతులపై తీర్మానం
తిరుపతి వేదికగా రాష్ట్ర మున్సిపల్
- టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అసోసియేషన్ తొలి సమావేశంలో సభ్యులు

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్ర పట్టణ ప్రణాళిక విభాగంలో ప్రత్యేకంగా ఎన్ఫోర్స్మెంట్ విభాగం ఏర్పాటు అత్యవసరమని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అసోసియేషన్ అభిప్రాయం వ్యక్తం చేసింది.. రోజువారీ విధులు నిర్వర్తిస్తూ అక్రమ నిర్మాణాల నియంత్రణ కష్టతరమవుతోందని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు అసోసియేషన్ తీర్మానించింది. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అసోసియేషన్ ఏర్పాటు అనంతరం గురువారం తిరుపతి వేదికగా తొలి సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే. వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి.మోహన్ బాబు, కోశాధికారి వి.కృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కే.వెంకటేశ్వరరావు మాటాడుతూ .. వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రణాళిక విభాగంలో ఖాళీలను భర్తీ చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 450 బిల్డింగ్ ఇన్ స్పెక్టర్ ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా సచివాలయ వార్డు ప్లానింగ్ సిబ్బంది నియామకం చేపట్టారని గుర్తు చేశారు. పట్టణ ప్రణాళిక విభాగం బలోపేతానికి అర్హత కలిగిన వార్డు ప్లానింగ్ సిబ్బందికి బిల్డింగ్ ఇన్ స్పెక్టర్ లుగా పదోన్నతులు కల్పిస్తే బాగుంటుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి అసోసియేషన్ తరపున నివేదించనున్నట్లు వెల్లడించారు. అలాగే నామినేషన్ పద్ధతిన అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా హరిదాస్, మురళి గౌడ్ లను ఎన్నుకున్నారు. 2023 డైరీ కి సంబంధించి ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ నియామకం చేపట్టారు. అనంతరం పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, కే.శ్రీనివాసులు, మురళీ గౌడ్, ఇతర జిల్లలా జోనల్ అధ్యక్షులు,పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మురళి, మునిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కాలం చెల్లిన మందులతో వైద్యం

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : వైధ్యోనారాయణ హరి అని వైద్యులను దేవుడి తో పోలుస్తారు అయి తే ప్రైవేట్ హాస్పిటల్ లోని కొంతమంది వైద్యులు మాత్రం రోగులకు కాలం చెల్లిన మందులతో వైద్యం అందించి అస్తవ్యతకు గురయేలా చేస్తున్నారు. రోగి బంధువులు వెళ్లి వద్యులను అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు నగరంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చోటుచేసుకుంది. తిరుపతి నగరంలోని శ్రీ వెంకట సాయి హృదయాలయ ప్రైవేట్ హాస్పిటల్లోలో కాలం చెల్లిన మం దులతో వైద్యం చేయడం వల్ల యోగిమలవరం కు చెందిన వెంకేటేశం అనే వ్యక్తికి మతిస్థిమితం కోల్పోయి అస్తవ్యతకు గురయ్యాడు. అయితే రోగి బంధువులు హాస్పిటల్ యాజమాని డాక్టర్ యుగంధర్ ను నిలదీశారు. డాక్టర్ మాత్రం ఫార్మసీ నుంచి కాలం చెల్లిన మందులు పొరపాటున వచ్చిందని రోగిబంధువులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఈ విషయాన్ని బాధితులు మీడియా ప్రతినిధులకు తెలపడంతో డాక్టర్ యుగంధర్ ను వివరణ అడగగా ఆస్పత్రి ఫార్మసీలో చిన్న చిన్న పొరపాటులు జరుగుతాయని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం గమనార్హం. ఇలాంటి హాస్పిటల్ వైద్యుల వల్ల పేదప్రజలుప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వైద్యం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్ప డింది. ఇలాంటి సంఘటనలు జరుగుతున్న జిల్లా వైద్యాధికారుల పర్యవేక్షణ ప్రైవేట్ హాస్పిటల్ పై ఎలా ఉందో తేటతెల్లమవుతుంది. ఇకనైనా జిల్లా వైద్యాధికారులు ప్రైవేటు హాస్పిటల్ లో ప్రజలకు అందుతున్న వైద్యంపై పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రోగుల్లో బంధువులు తెలిపారు.

టిప్పర్ లారీ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పెళ్లకూరు: పూతలపట్టు నాయుడుపేట ఎన్హెచ్ 71 హైవే పైన ఎగు చావాలి గ్రామం వద్ద ఒక లారీ టైర్ పంచర అయ్యి పక్కన పెట్టుకొని టైర్ పంచర్ వేస్తుండగా వెనకు నుండి టిప్పర్ లారీని ఢీకొనటంతో అక్కడికక్కడే వ్యక్తి మృతి అది తెలిసిన ఎస్ఐ మనోజ్ కుమార్ హుటా హుటానా ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించగా మృతుడు గొల్ల వెంకటేశ్వర్లు వెంకటసుబ్బయ్య అని వెంకటేశ్వర్లు వయసు సుమారు 46 సంవత్సరాలు ఉంటాయని ఎస్ఐ మనోజ్ కుమార్ తెలియజేశారు. ఎస్ఐ మనోజ్ కుమారు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకటేశ్వర్లు నివాసం కావలి నిర్ధారించడం జరిగింది.

వైభవంగా పౌర్ణమి గరుడసేవ

విశాలాంధ్ర -తిరుమల: శ్రీవారి ఆలయంలో గురువారం రాత్రి పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు.

గరుడ వాహనం - సర్వపాప ప్రాయశ్చిత్తంపౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు.ఈ కార్యక్రమంలో ఈవో ఏవీ ధర్మారెడ్డి, డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, విజివో బాలిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కల్లూరు జాన్

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి.. ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) రాష్ట్ర ఉపాధ్య క్షులుగా కల్లూరు జాన్ ఎన్నికయ్యారు. ఈనెల 7, 8 తేదీలలో ఒంగోలులో జరిగిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వెంకటగిరి మున్సిపాలిటీ కి చెందన కల్లూరు జాన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కల్లూరు జాన్ ను మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అభినందించారు.

దక్కిలి మండలంలో టిడిపి ఇదేం కర్మ కార్యక్రమం

విశాలాంధ్ర-వెంకటగిరి: ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా దక్కిలి మండలంలోని నాగవోలు గ్రామము నందు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ఇదేమి కర్మ కార్యక్రమం పై ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రజలు అనేక సమస్యల పై మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో దక్కిలి మండల అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి , మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏలేశ్వరం రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, పార్లమెంట్ అనుబంధ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, అన్ని గ్రామముల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కడప అమీన్ పీర్ దర్గాని సందర్శించిన తిరుపతి ఎంపీ



విశాలాంధ్ర - తిరుపతి : కడప, అమీన్ పీర్ పెద్ద దర్గాలో వెలసిన హజరత్ సూఫీ సరమస్తసాని చల్లాకష్ ఖ్వాజా సయ్యద్షా ఆరీపుల్లా మొహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ చిస్తివుల్ ఖాద్రి ఉరుసు ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తిరుపతి ఎంపీ గురుమూర్తి అమీన్ పీర్ దర్గాని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్షా ఆరీపుల్లా హుసేనీ సాహెబ్ కార్యక్రమాలను దగ్గరుండి వారి సాంప్రదాయం ప్రకారం దర్గా ప్రాసస్త్యం గూర్చి వివరించి ప్రార్థనలు జరిపారు. అనంతరం ప్రత్యేక తీర్థాన్ని అందించారు.

ట్రాఫిక్ అంతరాయం నిబంధనలపై ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

- ట్రాఫిక్ సిఐ భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి క్రైమ్ : ట్రాఫిక్ నియంత్రణ, క్రమబద్దీకరణకు ప్రత్యేక చర్యలలో భాగంగా గురువారం ఆర్టీసీ సెంట్రల్ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ డిఎస్పి కాటమరాజు వారి ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిఐ భాస్కర్ రెడ్డి, ఎస్సై షేక్షావలి, సంజీవయ్య సిబ్బందితో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ తిరుపతి నగరం అత్యంత ప్రాముఖ్యత పొందిన ఆధ్యాత్మిక నగరమని ఇక్కడ దేశ విదేశాల నుండి భక్తులు యాత్రికులు వస్తుంటారని వారికి స్థానికంగా ఆలయాలను సందర్శించుకోవడం కొరకు ప్రత్యేకంగా ఆటోలో నే ప్రయాణిస్తారు వారితో మర్యాదగా మాట్లాడి స్నేహభావంతో మెలిగి తిరుపతి ప్రాముఖ్యత తెలిసే విధంగా నడుచుకోవాలన్నారు అదేవిధంగా క్రమశిక్షణతో ప్రయాణికుల పట్ల నడుచుకొని వారి ప్రయాణం సుఖాంతం కలిగే విధంగా నడుచుకొని వారికి భద్రతాభావం కలిగే విధంగా చూడాలన్నారు.అంతేకాకుండా నగరంలో ఎక్కడపడితే అక్కడ ప్రయాణికులను ఎక్కించుకున్న రాదని ఎక్కడ స్థాపింగ్ లు ఉన్నదో అక్కడే ఆటోలను ఆపి క్రమ పద్ధతిలో ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్లాలన్నారు అలాగే నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలు వసూలు చేయడం, ఎక్కువ మందిని ఆటోలో ఎక్కించుకోవడం, అతివేగంగా ర్యాష్ డ్రైవింగ్ చేయడం, ఆటోలు డీజేలు పెట్టుకోవడం, మద్యపానం సేవించి ఆటోలు నడపడం లాంటివి చేయకూడదు అలా కాదని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భక్తులకు నిర్విఘ్నంగా

అన్నప్రసాదం అందాలి

- టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుమల : శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు నిర్విఘ్నంగా అన్నప్రసాద వితరణ జరగాలని శ్రీవేంకటేశ్వరస్వామివారిని ప్రార్థిస్తూ అన్నప్రసాద భవనంలో ఆయుధపూజ నిర్వహించినట్టు టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో గురువారం ఉదయం జరిగిన ఆయుధపూజలో ఈవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, నిత్యం వేలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతున్న క్రమంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని భగవంతుని ప్రార్థిస్తూ ప్రతి సంవత్సరం అన్నప్రసాద భవనంలో సాంప్రదాయబద్ధంగా ఆయుధపూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. దాతల సహకారంతో భక్తులకు నిరంతరం అన్నప్రసాదాలు అందిస్తూ, ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలుస్తోందని చెప్పారు. తిరుమలలో 1983 వ సంవత్సరం ప్రారంభించిన అన్నదాన కార్యక్రమం 2009లో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనం నిర్మించి రోజుకు దాదాపు 14 గంటల పాటు నిరంతరాయంగా భక్తులకు అత్యద్భుతమైన అన్న ప్రసాదాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉదయం ఆల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి రుచికరమైన భోజనాలు అందిస్తున్నామన్నారు.ఇందులో భాగంగా అన్నప్రసాదాల తయారీకి వినియోగించే సామగ్రికి, యంత్రాలకు పూజలు చేసినట్టు వివరించారు.అంతకుముందు అన్నప్రసాద భవనంలో శ్రీవారి చిత్రపటానికి, వంట పాత్రలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాదం డెప్యూటీ ఈవో సెల్వం, ప్రత్యేక అధికారి జి.ఎల్.ఎన్.శాస్త్రి, హెల్త్ ఆఫీసర్ శ్రీదేవి, విజివో బాల్ రెడ్డి, ఏఈవోలు గోపీనాథ్, గంగాధరం, ఇతర అధికారులు, అన్నప్రసాద విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

గృహప్రవేశాలకు ఇళ్లను సిద్ధం చేయండి

- కమిషనర్ అనుపమ అంజలి

విశాలాంధ్ర - తిరుపతి : జగనన్న ఇళ్ళ నిర్మాణాలు మొదటి దశ పనుల్లో భాగంగా పూర్తి చేసిన వాటిని ఈ నెల 21న గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. తిరుపతిలో మునిసిపల్ పరిధిలో నివాసం వుంటూ అర్హులైన ప్రజలకు కేటాయించిన లే అవుట్లలో ఒకటైన వడమాలపేట మండలం కల్లూరు వద్ద నిర్మిస్తున్న జగనన్న ఇళ్ళ నిర్మాణాలను గురువారం కమిషనర్ అనుపమ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులతో మాట్లాడుతూ డిసెంబర్ 21న మొదటి దశలో ప్రారంభంకానున్న గృహ ప్రవేశాలకు వీలైనన్ని గృహాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్, ఇటుకలను నిర్మాణాలు జరుగుతున్న స్థలాలకు దగ్గర్లో వుంచుకోవాలని, రానున్న వర్షాలను దృష్టిలో వుంచుకొని పనులను పర్యవేక్షించాలన్నారు. అనుకున్న సమయంలోపు నిర్మాణాలు పూర్తి అయ్యేందుకు కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకొని పనులను కొనసాగించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు జారీ చేసారు. నిర్మిస్తున్న ఇళ్ళ యజమానులను పనులు జరిగే స్థలాలకు తీసుకొచ్చి వారిని కూడా భాగస్వామ్యులను చేయాలని కమిషనర్ అనుపమ అంజలి సూచించారు. కమిషనర్ వెంట లే అవుట్ ఇన్ చార్జ్ డిఈ రవీంద్రరెడ్డి, అమ్నిటి సెక్రటీరీలు పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్లపై పురోగతి వుండాలి

- మేయర్ శిరీష, కమిషనర్ అనుపమ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరాభివృద్ధికి చేపట్టిన మాస్టర్ ప్లాన్ రోడ్ల పనుల్లో పురోగతి వుండేలా అధికారులు కృషి చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం ప్లానింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశంలో మేయర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ ప్రత్యక్షంగా పాల్గొనగా, జూమ్ మీటింగ్ ద్వారా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పాల్గొని చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ రహదారుల అభివృద్ధితోనే నగరం మరింత అభివృద్ధి సాదిస్తుందనే ప్రణాళికతో కౌన్సిల్ ఆమోదంతో చేపట్టిన మాస్టర్ ప్లాన్ రోడ్లను సకాలంలో పూర్తి చేసేందుకు ప్రజలతో కలిసి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇప్పటికే పూర్తి చేసిన వై.ఎస్.ఆర్ మార్గం, అన్నమయ్య మార్గం గురించి వారు వివరిస్తూ ప్రజలకి ఎంతో ఉపయోగకరంగ ఈ రోడ్లు అందుబాటులోకి రావడం జరిగిందని, అదేవిధంగా మిగిలిన మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేయడం వలన ప్రజలు ట్రాఫిక్ కష్టాల నుండి బయటపడటమే కాకుండా రోడ్ల విస్తరణతో నగరం శరవేగంగా అభివృద్ధి సారిస్తుందన్నారు. తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ ముందరన్న గాంధీ విగ్రహం ప్రక్క నుండి గంగమ్మగుడి వైపుగా వెలుతున్న రోడ్డును ఏరియా అభివృద్ధిలో భాగంగా వెడల్పు చేసే ప్రక్రియను త్వరితంగా పూర్తి చేసేందుకు ప్లానింగ్ సిబ్బంది మార్కింగ్ పనులను పూర్తి చేయాలని మేయర్ శిరీష, కమిషనర్ అనుపమ సూచించారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి సమావేశంలోని అధికారులతో మాట్లాడుతూ రోడ్ల వెడల్పుకు తమ స్థలాలను ఇస్తున్న యజమానులకు మునిసిపల్ కార్పొరేషన్ తరుపున టి.డి.ఆర్ బాండ్లను త్వరితగతిన అందించేలా చూడాలన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల ఆవశ్యకతను ప్రజలకి మరింతగా వివరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ అభిప్రాయం వెలిబుచ్చారు. ఈ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ దేవి కుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు బాలసుబ్రమణ్యం, షణ్ముగం, మాస్టర్ ప్లాన్ రోడ్ల ప్లానింగ్ సెక్రటరీలు, కార్పొరేటర్లు అనీల్ కుమార్, ఆంజినేయులు, వైసిపి నాయకులు దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, వంశీ, చింతలచేను గోఫి తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్ టెక్నాలజీ బిల్డింగ్ పరిశీలించిన అధికారులు



విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ గదులను మరియు బిల్డింగును గురు వారం పర్యవేక్షించిన ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ క్రాఫ్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వ గారు మరియు ఆప్కో కన్సల్టెన్సీ నిర్మల గారు పర్యవేక్షించినారు. వాటి అభివృద్ధి కొరకు 16.5 కోట్ల రూపాయలతో అంచనాలను ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర రావు, రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు స్థానిక కౌన్సిలర్ మాడా జానకి రామయ్య రెప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది అదేవిధంగా ... వెంకటగిరి లోని క్రాస్ రోడ్లు లో ఉన్న చేనేత భవనాన్ని మరియు గదులను సందర్శించి అక్కడ చేనేత కళాకారులు సొంతంగా చేతితో నేసిన చీరలను అమ్ముకునే విధంగా ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే గారి సూచనల మేర కు వాటి అభివృద్ధి కొరకు అంచనాలను తయారు చేయడం జరిగినది అని తెలియజేయ డమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ నక్కా వెంకటేశ్వర్ రావు గారు ఆరో వార్డు కౌన్సిలర్ మాడా జానకి రామయ్య, చింత గింజల సుబ్రమణ్యం, శంకరు, గాజుల సుబ్రమణ్యం, ఐ హెచ్ టి ప్రిన్సిపల్ గారు, ఐ హెచ్ టి ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెల్తాం : టిడిపి

విశాలాంధ్ర - రామకుప్పం: మండల పరిధిలోని ముద్దన పల్లి పంచాయతీ లో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి మరియు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని , ప్రజలకు వివరిస్తామని నిత్యవసర ధరలు, బస్ ఛార్జీలు తదితరవాటి పై ప్రజలకు వివరించారు తెదేపా హయాంలో సామాన్య ప్రజలకు అందుబాటులో నిత్యావసర ధరలు ఉండేవని వివిధ పథకాలు ప్రవేశపెట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందారని గుర్తు చేశారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి విజయం చేరుకూర్చాలని కోరారు కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి మాజీ జెడ్పీటీసీ మునస్వామి మాజీ సర్పంచ్ రామకృష్ణప్ప చిన్న కృష్ణ, చలపతి వెంకటాచలం, మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

చిన్న వేపంజేరి సర్వేయర్ కలెక్టరేట్‌కి సరెండర్

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : మండలంలోని చిన్న వేపంజేరి సచివాలయంలో పనిచేసే సర్వేయర్ ను కలెక్టరేట్ కు సరెండర్ చేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని చిన్న వేపంజేరి సర్పంచ్ ఝాన్సీహేమశేఖర్‌రెడ్డికి స్థానికులు నుండి సచివాలయ సర్వేయర్ గురించి పలువురు ఫిర్యాదులు చేశారు .ఈ విషయంగా ఆమె వారం రోజులు క్రితం సచివాల యంకు వెళ్లి రవికుమార్ ను ప్రశ్నించారు. అయితే సర్పంచ్ మాటలకు ఆ సర్వేయర్ ఏమాత్రం ఖాతర్ చేయ కుండా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు . దీంతో సంబంధిత సర్పంచ్ ఝాన్సీ హేమశేఖర్ రెడ్డి జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ దృష్టికి తీసుకెళ్లి రాత మూలంగా తెలియజేశారు. వారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంగాధరనెల్లూరు రెవెన్యూ అధికారులను విచారణ నివేదిక అందజేయాలని ఆదేశించారు. జెసి ఆదేశాల మేరకు తాసిల్దార్ ఇన్బనాథన్ నివేదిక తయారు చేసి జేసీకి అందజేశారు. దీంతో సంబంధిత సర్వే రవికుమార్ ను కలెక్టరేట్ కు సరెండర్ చేసినట్లు అధికారుల ద్వారా సమాచారం అందింది.

హై స్కూల్లో బిడ్డ మిల్స్ తనిఖీ చేసిన డిఇఓ

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు: మండల కేంద్రమైన గంగాధర నెల్లూరు హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని డిఇఓ విజయేంద్ర రావు తనిఖీ చేశారు .ఈ సందర్భంగా హైస్కూల్లో విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో పాఠ్యాంశాలు ఎంతవరకు పూర్తయ్యాయి అని ఎదురు తెలుసుకున్నారు. అదేవిధంగా హైస్కూల్లో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంతమంది ఉన్నారు ఈరోజు ఎంతమంది హాజరయ్యారు వివరాలు అడిగారు. అనంతరం రికార్డులు ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హేమలత , పలువురు టీచర్‌లు పాల్గొన్నారు.

ఫిజియోథెరఫీతో వికల తత్వం మాయం

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఫిజియోథెరఫీతో వికలతత్వం మాయమవుతుందని సహిత విద్య సమన్వయకర్త ప్రభాకర్ వర్మ అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని భవిత కేంద్రాని సహిత విద్య సమన్వయకర్త ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో నిర్వహించే ఫిజియోథెరఫీని దివ్యాంగుల చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగుల విద్యార్థుల కోసం ప్రతి వారం ప్రభుత్వం ఉచిత ఫిజియోథెరఫీ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అనంతరం పిల్లల యొక్క మానసిక, శారీరక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అలాగే దివ్యంగుల అకడమిక్ ఫెర్ఫామన్ ను పరిశీలించారు. అనంతరం భవిత కేంద్రం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహిత ఉపాధ్యాయురాలు సింధూజ ఫిజియోథెరఫిస్టు కిశోర్ పలువు పాల్గొన్నారు.దివ్యంగుల విద్యార్థులకు సూచనలు అందిస్తున్న సహిత విద్య సమన్వయకర్త ప్రభాకర్ వర్మ.

పంచాయతీ అభివృద్ధి దిశగా పయనిద్దాం

విశాలాంధ్ర - కార్వేటినగరం: పంచాయతీ అభివృద్ధి దిశగా ప్రణాళిక సిద్ధ చేద్దామని మేజర్ పంచాయతీ ఈవో పీఎస్ మణి అన్నారు. మండల స్థాయిలోని పంచాయతీ కార్యదర్శులతో గురు వారం వెలుగు కార్యాలయంలో కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ప్రతి పంచాయతీ దిన దిన అభివృద్ధి చెందే విధంగా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలోని సమస్యలను విధిగా గుర్తించి సకాలంలో పరిష్కరించాలన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక కావాలని గుర్తు చేశారు. అనంతరం పలువురు కార్యదర్శులు మాట్లాడుతూ తాగునీరు, డ్రైనేజీలు వంటి మౌళిక వసతులపై ప్రతేధ్యక దృష్టి పెడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 22 మంది పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా సిఎంఆర్ ఎఫ్ చెక్కు పంపిణీ

పలమనేరు - విశాలాంధ్ర: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఉదయం పెద్దపంజాణి మండలంకు చెందిన రెడ్డివారి సుశీల ,రెడ్డివారి వెంకట్రమణ గారికి ప్రభుత్వం ద్వారా మంజూరైన సి.ఎం.ఆర్.ఎఫ్ 4 లక్షలరూపాయల చెక్కును పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ చేతుల మీదుగా చెక్కును బాధితులకు అందజేశారు. బాధితులు సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే వెంకటే గౌడ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర - పాలసముద్రం : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నాడు పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బందితో జరిగిన సమావేశంలో ఎంపీడీవో విద్యావతి మాట్లాడుతూ రానున్న నాలుగు రోజులు మన జిల్లాపై తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉంటుందని అందువల్ల సచివాలయంలో సిబ్బంది వాలంటీర్లు ఎప్పుడు ప్రజలు అందుబాటులో ఉండి దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ సిబ్బంది వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుజరాత్ ఎన్నికల ఫలితాలపై పలమనేరులో సంబరాలు

పలమనేరు-విశాలాంధ్ర :గుజరాత్ ఎన్నికల ఫలితాలపై పలమనేరుపార్టీ కార్యాలయంవద్ద గురువారం బీజేపీనాయకులు బాణసంచాకాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు అబ్బూరి తాతయ్య మాట్లాడుతూ..దేశం సంపూర్ణ హిందూదేశంగా రూపాంతరం చెందుతోందని అందులో భాగంగానే గుజరాత్ సంస్థాగత ఎన్నికల్లో 156సీట్లను బీజేపీకైవసం చేసుకొని వరుసగా 7వసారి విజయం సాధించిందని ఇది దేశంలోనే సరికొత్త రికార్డును సొంతం చేసుకొందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్ రెడ్డి,వెంకటర మణ,ఆంజనేయులు, శివరాంశర్మ తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు తహసీల్దారుగా ఐ. సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల తహసీల్దారుగా ఐ .సుబ్రహ్మణ్యంను నియమిస్తూ తిరుపతి కలెక్టరు వెంకట్రమణారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం ఐ.సుబ్రహ్మ ణ్యం తొట్టంబేడులో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సుబ్రహ్మణ్యంను పలువురు అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

మృతుల కుటుంబాలకు 5 లక్షలు ఎక్స్ గ్రేషియో

- బాధితులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఉపముఖ్యమంత్రి

విశాలాంధ్ర - ఐరాల : పూతలపట్టు మండలం లక్ష్మయ్య ఊరు వద్ద ట్రాక్టర్ బోల్తాపడి 6 మంది మృతి చెందారని, ఈ సంఘటన చాలా బాధాకరమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఎక్సైజ్ శాఖామాత్యులు కే.నారాయణస్వామి అన్నారు. గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఈ నెల 7 వ తేది బుధవారం రాత్రి పూతలపట్టు మండలం లక్ష్మయ్య ఊరు వద్ద ట్రాక్టర్ బోల్తాపడిన సంఘటనలో మృతి చెందిన 6 మంది మృతదేహాలకుపూతలపట్టు శాసనసభ్యులు ఎం.ఎస్.బాబుతో కలిసి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించుటలో భాగంగా ఐరాల మండలం మెటకంపల్లిలో ట్రాక్టర్ డ్రైవర్ సురేంద్రరెడ్డి కుటుంబ సభ్యులను, బలిజపల్లిలో మృతురాలు వసంతమ్మ కుటుంబ సభ్యులను, తవనంపల్లి మండలం తెల్లగుంట్లపల్లిలో గుణశేఖర్ భార్య మృతురాలు తేజ, పిల్లలు వినీషా శ్రీ, దేశాశ్ శ్రీ లకు, చిత్తూరు మురుకం బట్టు వద్ద మృతురాలు రెడ్డమ్మలకు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ జరిగిన సంఘటన చాలా బాధాకరమని, ఈ ఘటన పై రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తక్షణ సాయంగా మృతులు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు చొప్పున వారి కుటుంబాలకు అందించడం జరుగుతుందని తెలిపారు. పూతలపట్టు శాసన సభ్యులు మృతులు ఒక్కొక్కరికి తన వంతు సహాయంగా రూ.25 వేలు బాధిత కుటుంబాలకు అందిస్తానని తెలిపారు. అనంతరం ఈ సంఘటనలో గాయపడి చిత్తూరు జిల్లా ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను డిప్యూటీ సీఎం కే. నారాయణస్వామి, చిత్తూరు ఎం ఎల్ ఏ ఆరణి శ్రీనివాసులు, పూతల పట్టు ఎం ఎల్ ఏ ఎం.ఎస్. బాబులు పరామర్శించారు. క్షతగాత్రులకు అందిస్తున్న చికిత్స పై వైద్యం అందిస్తున్న డాక్టర్ లను అడిగి తెలుసుకుని, వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు. డిప్యూటీ సీఎం వెంట చిత్తూరు ఆర్ డి ఓ రేణుక, డిసిహెచ్ఎస్ నాయక్, డిస్టిక్ హాస్పిటల్ మెడికల్ సూపరిన్టెంట్ డాక్టర్ అరుణ్ కుమార్, చిత్తూరు తహశీల్దార్లు పార్వతి, ఐరాల తహసిల్దార్ సుశీల లు,అపోలో యూనిట్ హెడ్ నరేష్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బుజ్జీ రెడ్డి, జై చంద్ర రెడ్డి రాజారత్నం రెడ్డి, దేవేంద్ర రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, రోజాప్రభాకర్ రెడ్డి, లత రాజేష్ రెడ్డి, మధు రెడ్డి, ప్రతాపరెడ్డి,హరీష్ రెడ్డి, హారున్ భాష , దేవేంద్రబాబు,తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం అధికారులతో మంత్రి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు గురువారం ఉదయం మున్సిపాలిటీ పరిధిలో మంత్రి ఆర్కే రోజా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల శాఖ మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా పలుచోట్ల కార్యక్రమానికి హాజరయ్యారు గేట్ పుత్తూరులో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం అధికారులతో గురువారం సమగ్ర స్థల పరిశీలన చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూతాము ఎల్లపుడూ ప్రజల పక్షాన నిలబడతామని, నీచ రాజకీయాలు చేయాలనుకోవడం తగ్గదని తెలిపారు. నిజంగా ప్రజలకు ఇబ్బంది అంటే ఎప్పుడు అండగా ఉండి ఆ ప్రాబ్లం సాల్వ్ చేసేందుకు మేము మా నాయకులు శ్రీ జగన్ మోహన్ రెడ్డి ముందు ఉంటామని అన్నారు కానీ 30 సంవత్సరాలు 35 సంవత్సరాలు ఇక్కడ అధికారంలో ఉండి ఏమి చేయాలన్న ఆలోచన లేకుండా ఇపుడు రాజకీయం చేయాలనుకోవడం చాలా దురదృష్టకరం, ఎందుకంటే అధికారంలో మేమున్నది ఓన్లీ మూడు సంవత్సరాలు కానీ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి రైల్వే శాఖలో 100 కోట్ల వరకు జరిగిందని తెలిపారు ఈరోజు ఏకాంబరకుప్పం లో రాజకీయంగా వాళ్ళు గతంలో ఆపడం జరిగినా, కానీ అది కూడా పరిష్కరించామని చెప్పారు గేట్ పుత్తూరులో కచ్చితంగా ప్రజలందరూ కోరుతున్నారు కాబట్టి ప్రాబ్లం సాల్వ్ చేయాలి అని అనేక సందర్భాల్లో అధికారులకు వినతులు పెట్టడం జరిగిందని, కానీ ప్రభుత్వం నుంచి నిదులు డిపాజిట్ చేసినవెంటనే ఖచ్చితంగా అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపెడతామని హామీ ఇచ్చారు. తాము ప్రజలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ ఇంజనీర్ హరిబాబు మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, మండల ఎంపీపీ,వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు రాష్ట్ర డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్లు ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తుపాన్ పట్ల ప్రజలును అప్రమతం చేయండి: తాసిల్దార్

విశాలాంధ్ర - పుంగనూరు : పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ సీతారామ మండల వీఆర్వోలతో మండుస్ తుఫాను పై సమీక్ష సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా తాసిల్దార్ సీతారామ మాట్లాడుతూ మండుస్ తుఫాన్ తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున వీఆర్వోలంతా గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరడం జరిగింది అంతేగాక నదుల తీర ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు తుఫాను తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ఏ ఒక్కరికి సెలవులు ఉండవని గ్రామాల్లోనే ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు నిబంధన ఉల్లంఘించి ప్రజలకు అందుబాటులో లేకపోతే అటువంటి వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

దాతల సేవలు స్ఫూర్తిదాయకం : ఎంఈఓ

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం వేదగిరి వారి పల్లి పంచాయతీ ఈ. గుబల వారి పల్లి ఎంపీపీ స్కూల్ యుఅంగన్వాడి కేంద్రం నందు చదువుతున్న విద్యార్థులకు గురువారం కోళ్ల పల్లి బ్రదర్స్ కె. వినోద్ కుమార్, కె. సురేష్ బాబు, కె. బ్రహ్మ తేజ విద్యా సామాగ్రి విరాళం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐరాల మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పిల్లలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేశారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడగగా వెంటనే సమాధానం చెప్పడంతో విద్యార్థులను అభినందించారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.రవి,అంగన్వాడిటీచర్‌నాగలక్ష్మి, సిబ్బంది లలిత, కుమారి, దేవి తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పౌర్ణమి గురువారం మార్గశిర మాసం పౌర్ణమి సంద ర్భంగా స్వామివారికి కళ్యాణ మహోత్సవం నిర్వహిం చారు .ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు వేదమంత్రాలతో కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఉభయదారులుగా వికేపల్లెకు చెందిన వేణుగోపాల్ నాయుడు కుటుంబ సభ్యులు, బంధువులు వ్యవహరించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

చెరువు కట్టల పై ప్రత్యేకంగా పెట్టండి

విశాలాంధ్ర - పాలసముద్రం :మండలంలో గురువారం నాడు రెవిన్యూ సిబ్బందితో జరిగిన సమావేశంలో తాసిల్దార్ బాబు మాట్లాడుతూ మండలంలోని చెరువు కట్టలపై ప్రత్యేక నిఘ పెట్టి ఏదైనా ప్రమాద స్థాయిలో ఉంటే వెంటనే వాటిని సరిచేయాలన్నారు అదేవిధంగా ప్రజలు కూడా చాలా అప్రమత్తంగా ఉండాలని ఎందుకంటే పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉన్నందున వీలైనంతవరకు బయటకు వెళ్లకుండా ఉండడం మంచిదని అదేవిధంగా పాడి రైతులకు కూడా ఈ నాలుగు రోజులు పశువులను మేతకు బయటి తీసుకపోకుండా ఇంట్లోనే మేత ఏర్పాటు చేసుకోవాలన్నారు ఏదైనా సమస్య తలెత్తినప్పుడు వెంటనే అధికారులకు సమాచారం అందించాలన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

సర్వేయర్ దుర్భాషలాడారని తహశీల్దార్ కు పిర్యాదు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని గొడుగుచింత సచివాలయం పరిధిలో పనిచేసే సర్వేయర్ వెంకటేష్ స్థానిక సర్పంచ్ నక్కా బాబు పై దుర్భాశలాడి, దౌర్జన్యం చేశారని గురువారం తహసీల్దార్ పుల్లారెడ్డి కి పిర్యాదు చేసారు. వివరాలలోకి వెళితే ..భూ పంపిణీ లో భాగంగా లబ్దిదారులకు సూచనలు చేసే క్రమంలో పెరుమాళ్ళ పల్లి సచివాలయం వద్ద సర్వేయర్, సర్పంచ్‌ల మధ్య వివాదం చోటు చేసుకుందని చెప్పారు.సర్వేయర్ అడిగిన మైక్సెట్ ఏర్పాట్లు చెయ్యలేదని సర్పంచ్ పై అసభ్యకరంగా మాట్లాడారన్నారు.ఈక్రమంలో సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయమై తహసిల్దార్ పుల్లారెడ్డి మాట్లాడుతూ విచారణ జరిపి తగు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇదేమి కర్మ మన రాష్టానికి

- టిడిపి ఇన్చార్జ్ చిట్టిబాబు నాయుడు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం జీడి నెల్లూరు టిడిపి ఇంచార్జ్ భీమినేని చిట్టిబాబు నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసింది అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. ఆర్టిసి బస్సు చార్జీలు, విద్యుత్తు బిల్లులు చార్జీలు, చెత్త పన్నులు వేసి పేద ప్రజలను వేధిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించడానికిఓటర్లు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. 20 24 లో జరిగే ఎన్నికలలో టిడిపి విజయం సాధిస్తుందని చంద్రబాబునాయుడు సీఎం గా గెలిపించడం పద్యమని జోస్యం చెప్పారు. నిరుద్యోగులను మోసం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వములో ఇసుక సిమెంటు స్టీల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్యుడు, నిరుపేదలు ఇల్లు కట్టే పరిస్థితుల్లో లేరని ఆరోపించారు. మూడున్నర సంవత్సరం అవుతున్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం ఒక్క డీఎస్సీని కూడా ఏర్పాటు చేయలేదని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్ర మంలోమండల పార్టీ అధ్యక్షులు చెంగల్ రాయ యాదవ్, మండల పార్టీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, టిడిపి నాయకులు జనార్ధన్ రాజు, తిరుమల నాథ్, నాగేశ్వర రాజు,రవి యాదవ్, శేఖర్ యాదవ్, వాసుదేవ రెడ్డి, జగన్నాథం, దాము, సందాని, గంగాధరం, సోమశేఖర్, చంగల్ రాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇదేం కర్మ మన రాష్టానికి కార్యక్రమం

పలమనేరు - విశాలాంధ్ర:పలమనేరు మున్సిపల్ పరిధిలోని 26వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు రాష్ట్ర భవిష్యత్ కోసం తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్బీసీ కుట్టీ, గిరిబాబు,సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు,మదన్, శ్రీధర్, సుధాకర్, లోకేష్, శ్రీనివాసులు, సుబ్బు,సాధిక్, వెంకటరమణ, ఆనంద్ గౌండర్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక స్వామి గుడి ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకి ఆహ్వానం

పలమనేరు - విశాలాంధ్ర: మున్సిపాలిటీ పరిది,లోని గంటావూరుకు గ్రామానికి చెందిన టర్ర కోట వాస్తవులు గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గంటవూర్ కు చెందిన వైసిపి టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్ తో కలిసి రిటైర్డ్ ఏఎస్ఐ మోహన్, రామకృష్ణ వారి ఆధ్వర్యంలో వినాయక స్వామి గుడి ప్రారంభోత్సవానికి పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ్ ను ఆహ్వానించడం జరిగిందన్నారు.

రైతులకుప్రభుత్వ పథకాలపై అవగాహన

పలమనేరు - విశాలాంధ్ర : స్థానిక శ్రీ శక్తి భవనం నందు పలమనేరు డివిజన్ స్థాయి పరిధిలోని 7 మండలాలైన పలమనేరు బైరెడ్డిపల్లి వీకోట రామకుప్పం శాంతిపురం కుప్పం గుడిపల్లె వ్యవసాయ అధికారులు రైతు భరోసా కేంద్రం సిబ్బందికి ఏడిఏ అన్నపూర్ణాదేవి ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వనరుల కేంద్రం అధికారి డిడిఏ గోపాల్ హాజరై మాట్లాడుతూ... జి ఏ పి పొలంబడి నియమాలు విధానాలు తెలిపినారు. ప్రస్తుత ప్రభుత్వ పథకాల గురించి తెలియజేశారు. రైతులకు అన్ని విధాల సహకరించాలని తెలిపారు. మాండాస్ తుఫాను ప్రభావం వలన రైతాంగం నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవోలు రైతు భరోసా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజానాయుడుకు చల్లా రామచంద్రారెడ్డి నివాళి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయితీ వి కే పల్లెకు చెందిన టిడిపి నాయకుడు రాజా నాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి గురువారం రాజా నాయుడు భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించారు .కుటుంబ సభ్యులను పరామర్శించారు. టిడిపి నాయకులు,కార్యకర్తలు రాజా నాయుడు కు నివాళులర్పించారు.

ఐరాల మండలంలో పర్యటించిన ఎస్‌బిసిసి జిల్లా కోఆర్డినేటర్ గాంధీరెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐరాల మండలంలోని ఐలవారిపల్లి సచివాలయం, అంగన్వాడీ కేంద్రంలో, మరియు పాత పాల్యం ఎంపిపి స్కూలు, అంగన్వాడి కేంద్రం అలాగే పంచాయతీ కార్యాలయాన్ని ఎస్ బి సి సి జిల్లా కోఆర్డినేటర్ గాంధీ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆయుష్మాన్ భారత్ అర్హులు గుర్తించి అందరిని పీఎం జేవై యాప్ లో నమోదు చేయాలని సూచించారు. అలాగే బాల్య వివాహాల గురించి వాటి చట్టాల గురించి సిబ్బందికి మరియు వాలంటీర్లకు అవగాహన కల్పించారు. అలాగే వివాహాల రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా సచివాలయంలో నమోదు చేయాలని సూచించారు. తద్వారా బాల్యవివాహాలను నిర్మూలించవచ్చని తెలియజేశారు. తరువాత రక్తహీనత పై అవగాహన కలిగించారు. తర్వాత అంగన్వాడి కేంద్రం సందర్శించి పిల్లలకు చేతులు శుభ్రత పై అవగాహన కల్పించారు. టాయిలెట్లను పరిశీలించి, వైయస్సార్ కిట్లు పై ఆరా తీశారు. అలాగే ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తరువాత పాతపాల్యం ఎంపీపీ పాఠశాలను సందర్శించి పిల్లలకు చేతులు శుభ్రత, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు. తర్వాత అంగన్వాడి సెంటర్ ను సందర్శించారు. బాలింతలు, గర్భిణీలు మరియు పిల్లలు వైయస్సార్ సంపూర్ణ పోషణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తరువాత పంచాయతీ కార్యాలయమును సందర్శించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మహిళా పోలీస్ భార్గవి, వెల్ఫర్ అసిస్టెంట్ పవన్ కుమార్, పంచాయితీ సెక్రటరీ జానకి, ఎం ఎల్ హెచ్ పి హర్షిత మరియు పాఠశాల సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు మునిసిపాలిటీలో అభివృద్ధి పనులకు
మంత్రి ఆర్.కే.రోజా ప్రారంభోత్సవాలు

విశాలాంధ్ర -పుత్తూరు: పుత్తూరు పట్టణ ప్రాంతంలో గురువారం ఉదయం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల శాఖ మరియు క్రీడాశాఖమంత్రి ఆర్.కె.రోజా పుత్తూరు మునిసిపాలిటీలో అభివృద్ధి పనులకు గురువారం ప్రారంభోత్సవాలు చేశారు. పుత్తూరు పట్టణంలో ఎస్.ఆర్.ఎస్ డిగ్రీ కళాశాల సమీపంలో 14 వ ఆర్థిసంఘం నిధులతో అంచనా విలువ రూ 50 లక్షలరూపాయలతో వాసవి నగర్, సాయి నగర్ మరియు వీరపారెడ్డి పాలెం నందు నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు పుత్తూరు మునిసిపాలిటీ పిళ్ళారి పట్టు రోడ్డులో 14 వ ఆర్థికసంఘం నిధులు అంచనా ఖర్చు 25 లక్షల రూపాయలతో పిళ్ళారి పట్టులో సిమెంటు రోడ్డు మరియు గాంధి నగర్ నందు నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు పుత్తూరు మునిసిపాలిటీ కార్యాలయంలో 15 వ ఆర్థిక సంఘం నిధులు 37 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన జేసిబిని ప్రారంబించారు. పురపాలక సంఘం సాదారణ నిధులతో ఆధునికరించిన బస్సుషెల్టర్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంత్రి ఆర్కే రోజా సోదరుడు రాంప్రసాద్ మునిసిపల్ కమిషనర్ కే ఎల్ ఎం రెడ్డి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, మునిసిపాల్ అధికారులు ఆలయ కమిటీ చైర్మన్ లు, ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లింగ భేదం చూపవద్దూ.. అందరూ సమానమే

- న్యాయవాది రాజేశ్వరరావు



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : లింగ భేదం చూపవద్దని, ఆడ, మగ అందరూ సమానమేనని న్యాయవాదిరాజేశ్వరరావు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలంలోని వాంపల్లి గ్రామంలో లింగ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా జాతీయస్థాయి ప్రచారంలో భాగంగా గురువారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహన సమావేశం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యాయవాది రాజేశ్వరరావు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలని, అధికంగా మూఢనమ్మకాలతో పల్లెల్లో ఎక్కువ ఇలాంటి జరుగుతాయని, అలాంటివి జరగకుండా చూసుకోవాలని తెలిపారు. లింగాధారిత తేడాలను ప్రజలకు వివరించి, పురుషులకు సరి సమానంగా మహిళలను చూడాలన్నారు. అలాగే పురుషులకు సమానంగా మహిళలు కూడా అన్ని అన్ని స్థాయిలలో ముందుకెళున్నారని గ్రామాల్లో వివరించాలని, అలాగే బాల్యవివాహాల నిర్మూలన చట్టాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. అందరికీ సరి సమానమైన విద్యా, హక్కులను కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజేశ్వరరావు, ఏపిఎం మునయ్య, శ్రీనివాసులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్,పారాలీగల్ వాలంటరీ ,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గాండ్ల మండపం జీర్ణోద్ధరణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ నగర్ లో గల గాండ్ల విడిది మండపం జీర్ణోద్ధరణ పనులను గురువారం ముక్కంటి ఆల య ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.శ్రీకాళహస్తీ శ్వర స్వామి విడిది మండపాలను ఆధ్యాత్మిక శోభతో తీర్చిదిద్దాలన్నారు. స్వామి గిరి ప్రదక్షిణకు వెళ్లే మార్గంలో ఆయా కులాల వారు ఏర్పాటుచేసిన విడిది మండపాలు పురాతనం కావడంతో వాటిని ఆధునీకరణకు ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో శ్రీకారం చుదుతున్నామన్నారు. శ్రీకాళహస్తి ఎన్టీఆర్ నగర్‌లోని తొలి విడిది మండపమైన గాండ్ల మండపాన్ని ఆధునీకరిం చాల ని ఆకుల సంఘం నిర్ణయించిందన్నారు. ఇది ఎంతో హర్షించ దగ్గ విషయ మన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్లసంఘం రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు, గాండ్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు గురు దశరథన్, శ్రీకాళహస్తి నియోజకవర్గగాండ్లసంక్షేమసంఘంఅధ్యక్షులుటీఎంరాజేంద్రప్రసాద్,కన్నావరంరవికుమార్, కలత్తూరు కుమార్, చంద్ర, హరిబాబు, సంఘం పెద్దలు చెంచయ్య శెట్టి,ఆర్ముగం,పాండు శెట్టి, నింద్ర గోవిందరాజులు, బుజ్జి, శరవణకుమార్, భరత్ కుమార్, లీలా కుమార్, గుణ తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికలు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోండి



విశాలాంధ్ర-తొట్టంబేడు: కిశోర బాలికలు క్రీడల పట్ల ఆసక్తి పెంచు కో వాలని తొట్టంబేడు సీడీపీవో ఫర్హానా కోరారు. తొట్టంబేడు ఉన్నత పాఠ శాలలో గురువారం కిశోర బాలికలకు క్రీడలపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఫర్హానా మాట్లాడుతూ... క్రీడలతో ధేహ ధారుడ్యం అభి వృద్ధి చెందడము కాకుండా...చదువుల ఒత్తిడి నుంచి ప్రశాంతత లభిస్తు దన్నారు. క్రీడల వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. విద్యా ర్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిణి భారతి, ఐసీడీఎస్ సూపర్ వైజరు చెంచులక్ష్మి, అంగన్ వాడీ టీచరు మీనా తదితరులు పాల్గొన్నారు.

ఏపీని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన సీఎం

-తెలుగు యువత

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఆశ చెప్పి చివరకు మొండి చెయ్యి చూపిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇన్నాళ్ల గంజాయి , డ్రగ్స్ సరఫరాను అడ్డు కోకుండా దీని ద్వారా నిరుద్యోగ యువత మత్తులో జోగుతుంటే రాష్ట్రంలో తాను ఇచ్చిన సంక్షేమ పథకాల హామీలను నెరవేర్చినట్లు గొప్పలు చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని దీనిపై రాష్ట్రంలో ఈనెల 10వ తేదీ శనివారం నిరసనలు 12వ తేదీ సోమవారం గ్రీవెన్స్ సెల్ కు ఫిర్యాదులు చేసి పాలక ప్రభుత్వ అసమర్ధ పాలనను ప్రశ్నిస్తామని ,తెలుగు యువత నేతలు రవి నాయుడు , మధు బాబులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగు యువత నాయకులతో మాట్లాడుతూ సాక్షాత్తు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల్ సీతారామన్ (డిఆర్ఐ) నివేదికలో ఏపీలో 18 వేల కిలోలకు పైగా డ్రగ్స్ పట్టుబడ్డ నివేదికను విడుదల చేశారని గుర్తు చేశారు ఇంతగా ఏపీలో మద్యం , మారకద్రవ్యాలు , గంజాయి విచ్చలవిడిగా అందుబాటులో ఉండటంతో యువత (ఉద్యోగ ఉపాధి) ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని స్థితిలో మత్తులో జోకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా అసమర్ధ పాలనపై యువతతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

దోమల నివారణకు పటిష్ఠ చర్యలు

విశాలాంధ్ర - ఏర్పేడు : మండలంలోని ఎండి పుత్తూరు గ్రామంలోశాస నసభ్యులు బియ్యపు మధుసూధన రెడ్డి ఆదేశాలు మేరకు మండల ఇంచార్జి గున్నేరి కిషోర్ కుమార్ రెడ్డి సూచనలతో ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహన ప్రియ ఆధ్వ ర్యంలో దోమల నివా రణకు గ్రామంలో ఫాగింగ్ చేయించబడినది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో దోమల బెడదకు గ్రామస్థులు ఇబ్బందులు పడకుండా ఉండుటకు పొగమందు ఏకైక మార్గమని మా గ్రామంలో దోమల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టుతామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాధవి సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ ఇళ్ళ నిర్మాణానికి రూ 5 లక్షలు
టిట్కో ఇండ్లను లబ్ధిదారులకు తక్షణం కేటాయించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జగనన్న గృహాలకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మించిన టిట్కో ఇళ్లను పేదలకు అప్పగించాలని, జగనన్న కాలనీలలో నిర్మిస్తున్న గృహాలకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గురువారం ఉదయం 11 గంటలకు కాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న 1.80 లక్షల రూపాయలు కనీసం బేస్ మెంట్ నిర్మాణానికి కూడా సరిపోదని అన్నారు. లబ్ధిదారుల అంచనాల ప్రకారం ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చు అవుతోంది అని చెబుతున్నారు అని పేర్కొన్నారు. కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వకుంటే పేదలు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు అన్నారు. 32 లక్షల మందికి ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించుకోలేక అప్పుల పాలవుతున్నారు అని అన్నారు. తక్షణం ఎనిమిది లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు మంజూరు చేసిన టిడ్కో ఇళ్లను తదితరులకు పంచకుండా జగన్మోహన్ రెడ్డి మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. తమిళనాడులో జయలలిత పథకాలను సైతం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఆపివేయడం, పేర్లను మార్చి వేయడం సిగ్గుచేటు అన్నారు. తక్షణం టిడ్కో ఇండ్లను లబ్ధిదారులకు పంచాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల గురవయ్య మాట్లాడుతూ జగనన్న కాలనీలో రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ కాలువలు తదితర మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు ఐదు లక్షల కేటాయించకుంటే లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కోసం రుణాలు చేసి అప్పుల ఊబిలో కూరుకు పోతారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ధర్నా అనంతరం ఆర్డీవో కార్యాలయం ఏవో కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసిరాజు కాళహస్తి పట్టణ కార్యదర్శి గోపి సిపిఐ కాళహస్తి నియోజకవర్గం మండల కార్యదర్శి శీను శివ జేవి చలపతి వైయస్ మనీ మోహన్ రెడ్డి కార్తీక్ ప్రజానాట్యమండలి నాయకులు గురవయ్య యూత్ ఫెడరేషన్ నాయకులు మల్లీ రమేష్ అయ్యప్ప రాజయ్య స్టూడెంట్స్ ఫెడరేషన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇదేమి కర్మ కార్యక్రమంలో ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర - వెంకటగిరి : ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి పట్టణములోని 22వ వార్డు, వెలంపాలెం నందు మాజీ కౌన్సిలర్ విశ్వనాథం ఆధ్వర్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ఇదేమి కర్మ కార్యక్రమం పై ప్రజా అభిప్రా యాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి టౌన్ అధ్యక్షులు,పార్లమెంట్ కమిటీ స భ్యులు, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధ కమిటీ, టౌన్ కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు,క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చెంబేడులో ఇదేం కర్మ మన రాష్టానికి కార్యక్రమం

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని చెంబేడు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బీసీ గర్జన సభ పెట్టడం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం సమన్వయత కాదని తెలియపరిచారు. బీసీలకు లోను కానీ మరియు పనిముట్ల కానీ వైయస్సార్సీపి ప్రభుత్వం ఇచ్చిన దాఖలు లేవని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో బీసీలకు వెయ్యికోట్లు టిడిపి ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలియపరిచారు అదే విధంగా రెండో లక్షల రూపాయలు సబ్సిడీ లోన్లు ఇవ్వడం జరిగింది వడ్డెర, కుమ్మరి, సాకలి, మంగలి, వంటి బీసీ కులాలకు పనిముట్లు ఇవ్వడం జరిగింది. టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం కాకుండా 50% సబ్సిడీలు కూడా మంజూరు చేశారు టిడిపి అధికారంలోకి వస్తే బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే బాధ్యత చంద్రబాబునా యుడు మీద ఉంటుందని మీరందరూ మళ్ళీ సీఎం చంద్రబాబు నాయుడుని చేయవలసిందిగా కోరుతున్నారని సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి, వట్టి కొండల శేఖర్ నాయుడు, అవధానం సుధీర్, వేలూరు రమణయ్య, మోహన్ నాయుడు, ప్రసాద్ నాయుడు, మునేష్, నరేంద్ర, నాగార్జున, మల్ రెడ్డి, అత్తివరం గోపాల్ రెడ్డి, వేంపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో పాల్గొన్న ఎంపీపీ

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలో ముందస్తుగా 2023 మరియు 2024 గ్రామ అభివృద్ధి పనులలో ఒక ప్రణాళిక ప్రకారం తయారు చేసుకొని వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేసి ఉంటే పంచాయతీ 15 ఫైనల్స్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు వాటికి మాత్రమే ఖర్చు పెట్టాలని వేరే ఒక పనికి ఖర్చు పెట్టకూడదు అలా ఖర్చుపెట్టినచో ఫిఫ్టీ ఫైనల్స్ అమౌంట్ రాదని ఎంపీపీ పొలం రెడ్డి శేఖర్ రెడ్డి చెప్పడం జరిగింది.గ్రామ అభివృద్ధి బాటలో నవరత్నాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. దీని అనుసరించి మనం అందరం ఒక ప్రణాళిక బద్ధంగా చేసుకొని అందరు సహకారాలతో మండల అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జయ జయ రావు, ఎంపీడీవో కే సురేష్ బాబు, జడ్పిటిసి నన్నం పిస్కిలా, హౌసింగ్ ఏఈ ప్రసాద్ రావు తదితరులు పాల్గొనడం జరిగింది.

కౌమార బాలికలకు క్రీడల పట్ల అవగాహన

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం కొత్తకండ్రిగ గ్రామంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్ వాడీ టీచర్లు కౌమార బాలికలకు క్రీడల పట్ల అవగాహన కల్పించారు. బాలికలు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని వారు సూచించారు. క్రీడల వలన శారీరక ధారుడ్యం పెరగడంతో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను ఎంతో ప్రోత్సహిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తకండ్రిగ-2 అంగన్ వాడీ టీచరు మణిశ్రీ, సుభాషిణి, రేవతి, గీత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక తదితరులు పాల్గొన్నారు.

అర్హతగల వారికి 90రోజుల ఇంటిపట్టాలను వెంటనే పంపిణీచేయండి : సాయి ప్రసాద్

విశాలాంధ్ర - తిరుపతి : జగనన్న లే ఔట్ లలో అందుబాటులో ఉన్న స్థలాలను బట్టి అర్హత గల వారికి 90 రోజుల్లో ఇంటి పట్టాలను అందించే కార్యక్రమం వేగవంతం చేయాలని సి.సి.ఎల్.ఎ. స్పెషల్ సి.ఎస్. సాయి ప్రసాద్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం అమరావతి నుండి సి.సి.ఎల్.ఎ. స్పెషల్ సి.ఎస్ అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జే.సి. డి.కె బాలాజీ పాల్గొన్నారు. సి.సి.ఎల్.ఎ. స్పెషల్ సి.ఎస్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లేకుండా, తప్పులు లేకుండా 90 రోజుల ఇంటి పట్టాలను పంపిణీ చేయాలని అన్నారు. రీ సర్వే కు సంబంధించి అందిస్తున్న పట్టాదారు పాసుపుస్తకాల కోసం సంబందిత పట్టాదారుల ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేసి ఈ-.కే.వై.సి. పూర్తి చేయాలని అన్నారు. కోర్టు కేసులు, రీ సర్వే కోర్టు కేసులు పై దృష్టి పెట్టి పరిష్కరించాలని అన్నారు.రీ సర్వేలో ఎంజాయ్ మెంట్ ఉన్నవారినే రికార్డు చేయవలసి ఉంటుందని అన్నారు. ఇంటి పట్టాలకు సంబంధించి ఓవర్ రైటింగ్ (దిద్దడం) ఉండరాదని సూచించారు. తిరుపతి జిల్లాకు సంబంధించి జగనన్న భూ హక్కు - భూ రక్ష రీ సర్వేలో పూర్తి అయిన 69 గ్రామాలకు సంబంధించి పట్టాలను త్వరగా అందజేయాలని ఇప్పటికే 53 గ్రామాలలో పూర్తి అయినట్లు ఆన్ లైన్ లో వివరాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. శ్రీనివాస రావు, సర్వే అధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి: ఎంవీఐ జకీర్ అహ్మద్

విశాలాంధ్ర - గూడూరు : విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై చిన్నతనం నుండే అవగాహన కలిగి ఉండాలని రవాణా శాఖ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జకీర్ అహ్మద్ అన్నారు. గురువారం గూడూరులోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన వసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ద్విచక్ర వాహనదారులు, పాదచారులు రోడ్డుళదాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంవీఐ సౌజన్య, స్కూల్ ఏజీఎం శ్రీకాంత్, ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్టానికి మంచి రోజులు : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : టీడీపీతోనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గూడూరు పట్టణంలోని 5వ వార్డు నవాజ్ కట్ట ప్రాం తంలో గురువారం మాజీ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. రోజంతా కష్టపడి పనిచేస్తే ఎంత వస్తుందని చిరు వ్యాపారులను అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా నవాజుకట్ట ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలు, డీజిల్, పెట్రోల్, విద్యుత్ చార్జీలు, ప్రాపర్టీ టాక్స్ విపరీతంగా పెరిగినందువలన బతుకు బండి లాగడం కష్టంగా మారిందన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే రానున్న ఎన్నిక లలో టీడీపీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కష్టాలన్నీ తురిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ వాటంబేటీ శివకు మార్, వార్డు అధ్యక్షుడు చేవూరు మధు, పట్టణ ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల నరసింహులు, మాజీ కౌన్సిలర్ గుండాల భారతి, నియోజ కవర్గం మహిళా అధ్యక్షురాలు తాళ్ళసుబ్బమ్మ,పట్టణమహిళా అధ్యక్షురాలు గుండాలలీలావతి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా



సిపిఐ పాదయాత్రకు అధికారులు అనుమతి ఇవ్వాలి

- తిరుపతి జిల్లా సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : పాలకులరా శిలాఫలకాలే కాదు పని ప్రారంభించండి- రాష్ట్ర విభజన హామీలు అమలు పరచండి .సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తలపెట్టిన పాదయాత్రకు రాయలసీమ ప్రజానీకం మొత్తం మద్దతు పలకండి.ఈనెల 9 నుండి 13వ తేదీ వరకు-5రోజుల పాటు. కడప జిల్లాలోని జమ్మలమడుగు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తలపెట్టిన పాదయాత్రకు రాయలసీమ ప్రజానీకం మొత్తం మద్దతు పలకాలి అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి ఈ మురళిలు ఒక ప్రకటనలో తెలిపారు.కడపలో శాంతియుతంగా అధికారులు ఇచ్చిన హామీల మేరకు శంకుస్థాపన చేశారు తప్ప పని ప్రారంభించలేదు ..పని ప్రారంభించండి అంటూ తలపెట్టిన పాదయాత్రకు అధికారులు అను మతి ఇవ్వకపోవడం శోచనీయమని.. అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా కాకుండా ప్రజాస్వా మ్యాన్ని రాజ్యాంగంలో ప్రజలకు ఉన్న స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అలా కాకుండా అధికార పార్టీ నాయకుల కనుసన్నలలో రాజ్యాంగానికి తూర్పు పొడిచేలా పౌర హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని. మీరు అనుమతి ఇచ్చినా . అను మతి ఇవ్వకపోయినా పాదయాత్ర జరిగి తీరుతుందని. దీనిని ఎవ్వరూ ఆపలేరని వారు అన్నారు.ఈ పాదయాత్ర ప్రారంభానికి పోరాటాల ముద్దుబిడ్డ సిపిఐ. జాతీయ కార్యదర్శి నారాయణ గారు ప్రారంభిస్తారని. చివరి రోజు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా గారు పాల్గొంటారని. ఈ పాదయాత్రలో పెద్ద ఎత్తున రాయలసీమ అభివృద్ధి ని కోరుకునే వారందరూ పాల్గొనాలి అని వారు కోరారు.

ముక్కంటి అన్నదానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి చిత్తూరు జిల్లా చౌడేపల్లె మండలం చారాలకు చెందిన నంబూరి నారాయణశెట్టి అనే భక్తుడు గురువారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాస్ సంస్థ వారు ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. రాస్ మహిళా భారతి పాపానాయుడు పేట బ్రాంచ్ నందు రైతులకు రుణాల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరకంబాడి, రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ దివ్య మాట్లాడుతూ నేల ఆరోగ్యంను దృష్టిలో పెట్టుకొని రైతులు రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించుకొని ప్రకృతిలో దొరికే పశువుల పేడ, పంచితంను ఉపయోగించుకొని జీవామృతం, బీజామృతం, ఇతర కషాయాల తయారీ, వాటి వాడకాల గురించి రైతులకు తెలియజేశారు. డ్రోన్ను వినియోగించి పురుగులు, తెగుళ్ల నివారణకు మందుల పిచికారిని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా చేయడం జరుగుతుందని తెలియజేశారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రదర్శన క్షేత్రాలైన పుట్ట గొడుగుల పెంపకం, వానపాముల ఎరువు తయారీ కేంద్రం, సేంద్రియ పద్ధతిలో వరి, వేరుశనగ, సంపంగి, బంతిపూల సాగు, కాకర, మిరప క్షేత్రాల గురించి వివరించి, సందర్శించి తెలుసుకోవాలన్నారు. సంవత్సరానికి ఒకసారి సాగు నీరు ఉన్న పొలాల్లోనే మట్టిని పరీక్షించాలని, వర్షాధార పంట భూసార పరీక్షలను మూడు సంవత్సరాలు ఒకసారి చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎస్డీఆర్ఎఫ్ బందంతో ఆర్డీఓ సమీక్ష



విశాలాంధ్ర - గూడూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో మాన్‌డోస్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో గూడూరు డివిజన్ పరిధిలో ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాని ఆర్డిఓ కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్డీఆర్ఎఫ్) టీం సభ్యుల ను కలిసి ఆయన చర్చిం చారు.తుఫాన్ హెచ్చరికల నేప థ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఎస్డీఆ ర్ఎఫ్ బృందం గూడూరు పట్టణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ స్థానిక విలేకంపలతో మాట్లాడారు. తుఫాన్ నేప థ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా పట్టణంలో ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, నాయుడుపేటలో ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నారని తెలి పారు. ప్రధానంగా తీర ప్రాంతంలోని ప్రజలు అప్ర మత్తంగా ఉండాల న్నారు. చేపల వేటకు సము ద్రంలోకి వెళ్లరాదని సూచించారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ చర్యలుతీసుకుం టున్నా మనితెలిపారు. అనంతరం విద్యార్థుల కు జాతీయ,రాష్ట్ర విపత్తుల పట్ల అవగాహన కల్పించేందుకు ఎస్డీఆర్ఎఫ్ బృందాల సభ్యులు అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో ఉపయోగించే యంత్రాలు, ఇతర పరికరాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలోరెవె న్యూ అధికారులు,స్కూల్‌హెచ్ఎం ఎండీ. రవూఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు టౌన్, రూరల్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్ క్యాస్ట్ సమీపంలో ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరంలో గురువారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. గూడూరు టౌన్ అండ్ రూరల్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజమండ్రి నుండి విచ్చేసిన పర్వతనేని నితిన్ ఏసుక్రీస్తు పుట్టుక గురించి అద్భుతమైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గూడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్, మాజీ కౌన్సిలర్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, నెల్లూరు నుండి విచ్చేసిన ఆలిండియా క్రిస్టియన్‌ఫెడరేషన్ నాయకులుఊరందూరుసురేంద్రబాబు, బర్నబాస్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమపేరిట మోసం చేసిన యువకుడితో పెళ్లి జరిపించండి

మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మికి పిర్యాదు చేసిన బాధితురాలు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : నారాయణవనం మండలం నైనారు కండ్రిగకి చెందిన భరత్ రెడ్డి అనే యువకుడు తనని మోసం చేసాడు అని మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మి కి పిర్యాదు చేశారు.తనకు మత్తు మందు ఇచ్చి తన కడుపులో ఉన్న బిడ్డని మాయం చేశారు..నేను తక్కువ కులంకి చెందిన దానిని అని తనని పెళ్లి చేసుకోవడానికి నిరాకరి స్తున్నారు..స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన పట్టించుకోలేదు నాకు మత్తు మందు ఇచ్చిన హాస్పిటల్ వారిపై కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకొని, భరత్ రెడ్డితో నాకు పెళ్లి జరిపించండి అని పిర్యాదు చేసింది.. .గజ్జల లక్ష్మి దీనిపై స్పందిస్తూ హాస్పిటల్ పై చర్యలు తీసుంటాము అని పరారి లో ఉన్న భరత్ రెడ్డి ని పోలీస్ వారి సహాయం తో పట్టుకుంటామని తెలిపారు..భరత్ రెడ్డి పెళ్లి కి నిరాకరిస్తే అతని పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని గజ్జలలక్ష్మి తెలియచేసారు.

పుత్తూరు పురపాలక సంఘం

ప్రకటన

పుత్తూరు పురపాలక సంఘ అసాధారణ రాజ పత్రము తేది: 08-12-2022న హానికరమైన మరియు అపాయకరమైనవ్యాపారములకు పెరిగిన లైసెన్సు రుసుములు తేది:01-01-2023 నుండి అమలుచేయబడును. సదరు అసాధారణ రాజపత్రము ప్రతులు పురపాలక సంఘం, తహశీల్ధారు వారి మరియు ఎంపిడిఓ వారి కార్యాలయముల యందు ప్రజలకు సమాచారం నిమిత్తం ప్రచురించడమైనది. కావున సదరు ప్రచురించిన రుసుములుపై అభ్యంతరములు ఏదైనా ఉన్న యెడల తేది:23-12-2022లోపు పుత్తూరు పురపాలక సంఘ కార్యాలయ పని వేళలందు వ్రాతపూర్వకముగా తెలుపవలెను.

కమీషనరు
పురపాలక సంఘం, పుత్తూరు